# ఉగాది గ్రీటింగ్స్

## ఉత్పల వరదరాజా



"ఏమండీ ఉగాది పండుగ ఎల్లుండి ఏం చేయమంటాయి పిండి వంటలు? వీదిలోకి అనుమానంగా చూస్తున్న వెంకట్రావును అడిగింది హైమావతి

నీ యిష్టం యీ పండుగయినా తృప్తిగా హాయిగా చేసుకుందాం అల్లుడు కూతురు రారులే

ఏదో చిట్కా వేశారు గదా!

అవును నవ్వాడు

యింకా అనుమానం ఎందుకు?

అనుమానం లేదు ఏం లేదు ఎంచక్కా పెరుగు గారెలు పాయసం చెయ్యి సేమియా కూడా తీసుకు వస్తాలే అన్నాడు

* * * *

వెంకట్రావ్‌కి కూతురు కొడుకు వున్నారు యిద్దరికీ లాంచనాలతో ఘనంగా పెళ్ళి జరిపించాడు పెళ్ళి యిద్దరికీ ఒకే ముహూర్తంలో జరిపించాడు ఖర్చు కలసి వచ్చింది

అయితే పెళ్ళి అయ్యాక వరుసగా రెండు ఉగాది పండుగలకు కూతురు, అల్లుడు, కొడుకు కోడలు వచ్చారు రెండు పండుగలకు బట్టలకు ఖర్చులకు పిండి వంటలకు చాలా వరకు ఖర్చయింది గిచి గిచి అది కావాలి యిది కావాలి అని అడగటం లేదు గాని చేతి ఖర్చు చాలా వరకు అయిపోతుంది

ఐదు రోజుల క్రితం మూడో ఉగాదికి కూడా వస్తున్నట్లు ఉత్తరం రాశారు

నెత్తిన కొబ్బరి బోండాం పడ్డట్లయింది వెంకట్రావుకి - అల్లుడు, కోడలు వస్తే ఏమయిందండి?

అంటూ దీర్ఘం తీస్తూ అంది

ఏం కాదు కటువుగా అన్నాడు

యిల్లు కళకళలాడుతుంది

ఆడకే ఆ తరువాత అప్పులవాళ్ళు కిటకిట లాడుతారు అన్నాడు వెంకట్రావ్

వెంకట్రావ్ ఆలోచనలో పడ్డాడు

వారి ఉత్తరం ఒకటికి మూడు సార్లు చదివాడు మళ్ళీ బట్టలు, వంటలు హడావుడి అంతా గుర్తుకొచ్చింది తలలో నరాలు చిక్కడి పోయాయి

చిక్కడిపోయిన తలలో ఒక చక్కని ఆలోచన ప్రత్యక్షమయింది

తామే కూతురు దగ్గరకు వస్తున్నట్లు కొడుకును చూడటానికి వస్తున్నట్లు రాస్తే భార్యతో అన్నాడు

యిద్దరి యిళ్ళకు ఒకేసారి ఎలా వెళతామండి అంది

నీ ముఖం ఎక్కడికి వెళ్తాం వాళ్ళు మన కోసం ఎదురు చూస్తారు మనం పని బడి రాలేక పోయామని తరువాత రాస్తాం అన్నాడు

మీ యిష్టం అంది ముబావంగా

* * * *

ఉగాది పండుగ రోజు -

వుదయానే అల్లుడు కూతురు కొడుకు కోడలు వచ్చారు వెంకటావ్ గుండెలో రాయి పడింది యిదెలా జరిగింది? నేను ఉత్తరాలు రాసి దివ్యంగా పోస్ట్ చేశానే అనుకున్నాడు

లేని నవ్వు ముఖం మీద పులుముకొని ఆనందాన్ని ప్రకటించాడు కొత్త బట్టలు అని వాళ్ళు అనకపోవటం మంచిదయింది

ఆ రోజే రెండు ఉత్తరాలు యిచ్చాడు పోస్ట్‌మన్ హడావుడిలో టూ అని రాయవలసిన చోట తన అడ్రసే రాసుకున్నాడు వెంకట్రావ్

ఏం ఉత్తరాలు మామయ్యా అల్లుడు అడిగాడు

ఉగాది గ్రీటింగ్స్ అంటూ బలవంతంగా జేబులో దోపుకున్నాడు పాపం వెంకట్రావ్ □